సాక్షి 24|7

రంగారెడ్డి

ఆదివారం 27-8-2017



ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రధానంగా హాస్టళ్ల డైట్ చార్జీలు, గ్రామ పంచాయతీల బిల్లులు, కార్యాలయాల నిర్వహణ, నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు తదితరాలపై ట్రెజరీల్లో ఫ్రీజింగ్ అమలవుతోంది. బిల్లుల చెల్లింపులకు సంబంధించి ప్రస్తుతం అధికారికంగా ఎలాంటి ఆంక్షలూ లేనప్పటికీ కిటుకంతా వెబ్‌సైట్‌లోనే ఉంది. సబ్ ట్రెజరీలు, జిల్లా ఖజానాధికారులు వెబ్‌సైట్‌లో లాగ్‌ఇన్ అయ్యాక.. వేతన బిల్లులకు సంబంధించిన ఆప్షన్ మినహా మిగతా ఆప్షన్లు నొక్కితే వెబ్‌పేజీ ఓపెన్ కావడం లేదు.

చెల్లింపులకు బ్రేక్

- కోశాగారాల్లో అనధికారిక ఆంక్షలు
- ఉద్యోగుల వేతన బిల్లులకు మాత్రమే క్లియరెన్స్
- మిగతా బిల్లులన్నీ పెండింగ్‌లోనే
- సర్వర్‌లో పలు రకాల ఆంక్షలతో ఈ పరిస్థితి

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

బిల్లుల చెల్లింపునకు బ్రేక్ పడింది ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకుల్లో పడడంతో ఖజానా విభాగంపై సర్కారు అనధికార ఆంక్షలు విధించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల వేతన చెల్లింపులు మినహా ఇతరత్రా బిల్లుల పరిష్కారాన్ని దాదాపుగా నిలిపివేసింది. జీఎస్‌టీ అమలుతో పన్నుల వసూళ్లలో భారీ వ్యత్యాసం రావడం.. ఫలితంగా

- మిగతా 2లో



మొయినాబాద్‌లోని లక్ష్మీగణపతి నగర్ కాలనీలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

పార్వతీసుతుడికి భక్తులు వాడవాడలా ఘనంగా పూజలు చేస్తున్నారు. తమ విఘ్నాలన్నీ తొలగించి ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకుంటున్నారు.

మరి కొన్ని చిత్రాలు 10,11 లో

నేడు శేరిగూడకు అరుణ్‌జైట్లీ

బీడీఎల్‌లో అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణశాఖ మంత్రి శంకుస్థాపన

- వివరాలు 2లో

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, సుధాకర్, గాలయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో పదో వేతన సిఫార్సుల ప్రకారం వేతనాలు అమలు చేయాలని, వీరందరికీ రెగ్యులర్ స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలలు రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున..అదనపు పనివేళలకు అదనపు జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆందోళనకు దిగుతున్నట్లు చెప్పారు.

టీఆర్ఎస్ పాలనలోనే గిరిజనుల అభివృద్ధి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కడ్తాల్(కల్వకుర్తి): టీఆర్ఎస్ పాలనలోనే గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని, గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం చల్లంపల్లి పంచాయతీ టాక్‌రాజ్‌గూడలో మాజీ ఎంపీటీసీ దాస్యనాయక్ విగ్రహావిష్కరణకు శనివారం మంత్రి హాజరయ్యారు. దాస్యనాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బలరామ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దాస్యనాయక్ గిరిజనుల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు, గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. 60 సంవత్సరాల సమైఖ్య పాలనలో చేయని అభివృద్ధిని టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలలో చేసి చూపిందని గుర్తుచేశారు. త్వరలోనే 500 జనాభా గల తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిన తర్వాతనే వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది ఖరీఫ్ సీజన్నుండి రైతుల పెట్టుబడి ఖర్చు కోసం రైతుల ఖాతాలో ఎకరాకు రూ. రూ. 4వేలు వేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు ప్రత్యేక కృషితోనే ఈ ప్రాంతనికి సాగునీరు వస్తుందని, ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మాట్లాడుతూ కరువుతో తీవ్ర ఇక్కట్లు పడుతున్న కల్వకుర్తి నియోజకవర్గాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజితారెడ్డి, బలరామ్‌నాయక్, హన్మానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ దశరథ్ నాయక్, సర్పంచ్‌లు వేనుగోపాల్, నర్సింహ, శేఖర్, మైసిగండి ఆలయ ఈఓ శిరోలి, మాజీ జెడ్పీటీసీ బండి నర్సింహ, నాయకులు భాస్కర్‌రెడ్డి, అర్జున్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, జహంగీర్‌అలీ, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

నేడు శేరిగూడకు అరుణ్‌జైట్లీ రాక

బీడీఎల్‌లో అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణశాఖ మంత్రి శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం రూరల్:



కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ ఆదివారం శేరిగూడ బీడీఎల్‌కు రానున్నారు. భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారత్ డైనమిక్ లిమిటెడ్ శేరిగూడలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం కోసం కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేయుచున్నారు. బీడీఎల్‌లోని 600 ఎకరాల్లో ఇప్పటికే మొదటి విడతగా పలు భవనాలు, మిస్సైల్స్ యూనిట్లు నిర్మాణం పూర్తయ్యాయి. రెండో దశ భవన నిర్మాణాల కోసం శంకుస్థాపన, మిస్సైల్ స్టాటిక్ కంట్రోల్ భవన నిర్మాణాలకు పునాది రాయి వేయనున్నారు. ఆదివారం ఉదయం 8.50 నిమిషాలకు హైదరాబాద్‌లోని బేగంపేట్ విమానాశ్రయం నుంచి నేరుగా శేరిగూడ బీడీఎల్‌కు అరుణ్‌జైట్లీ రానున్నారు. 9.35 నిమిషాలకు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 9.45 నిమిషాలకు శేరిగూడలో హెలిక్యాప్టర్‌లో మెదక్‌కు వెళ్తారు. దీంతో ఇప్పటికే బీడీఎల్‌లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

చెల్లింపులకు బ్రేక్

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం గందరగోళంలో పడినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. మరోవైపు నెలాఖరు కావడంతో ఉద్యోగుల జీతాల బిల్లులుకు భారీగా నిధులు అవసపడడంతో ఇతర చెల్లింపులను ఒక్కసారిగా పక్కనపెట్టింది. వాస్తవానికి ట్రెజరీల్లో బిల్లుల క్లియరెన్స్‌కు సంబంధించి ప్రత్యేక జాబ్‌చార్ట్ ఉంది. తేదీల వారీగా చేయాల్సిన పనులపై ప్రభుత్వం మార్గదర్శకాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో నిర్ణీత తేదీల ప్రకారం బిల్లులకు ఆమోదించి క్లియర్ చేయాలి. కానీ ఖజానా శాఖ వెబ్‌సైట్‌లో నెలకొన్న అనధికార ఆంక్షలతో బిల్లులన్నీ అటకెక్కుతున్నాయి.

వేతనాలు మాత్రమే...

ప్రస్తుతం నెలాఖరు కావడంతో ఖజానా కార్యాలయాల్లో ఉద్యోగుల వేతన బిల్లుల హడావుడి నెలకొంది. అయితే వారం రోజులుగా సర్వర్‌పై ఆంక్షలు ఉండడంతో వివిధ రకాల బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ముఖ్యంగా వసతి గృహాల డైట్ చార్జీలు, గ్రామ పంచాయతీల బిల్లులు, కార్యాలయాల నిర్వహణ, నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు తదితరాలపై ప్రభుత్వం ఫ్రీజింగ్ అమలు చేస్తోంది. తాజాగా వేతన బిల్లుల గడువు రావడంతో మిగతావన్నీ పెండింగ్‌లో పెట్టిన అధికారులు ఉద్యోగుల వేతనాలను మాత్రం ఆన్‌లైన్‌లో ఆమోదిస్తున్నారు.

సర్వర్ బిజీబిజీ..

బిల్లుల చెల్లింపులకు సంబంధించి ప్రస్తుతం అధికారికంగా ఆంక్షలు లేనప్పటికీ కిటుకంతా వెబ్‌సైట్‌లోనే ఉంది. సబ్ ట్రెజరీలు, జిల్లా ఖజానాధికారులు వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యాక.. వేతన బిల్లులకు సంబంధించిన ఆప్షన్ మినహా మిగతా ఆప్షన్లు నొక్కితే వెబ్‌పేజీ ఓపెన్ కావడం లేదు. గంటల తరబడి బ్రౌజింగ్ అయ్యాక ఎర్రర్ అంటూ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతోంది. ఈ ప్రక్రియ ఖజానాధికారులకు చికాకు తెచ్చిపెడుతోంది. ఈ విధానంతో సాంకేతిక సమస్యలను తెరమీదకు తేవడం ద్వారా బిల్లుల చెల్లింపులపై అనధికార ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది తొలినాళ్లలో 14వ ఆర్థిక సంఘం నిధులుతోపాటు అభివృద్ధి, ఏసీడీపీ ఫండ్స్‌నుఫ్రీజింగ్ చేసింది. ఆ తర్వాత ఆంక్షలను ఎత్తివేసినా.. తాజాగా మరోసారి బిల్లుల చెల్లింపులకు తాత్కాలికంగా బ్రేకులు వేయడం ఉద్యోగవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



ఊరపిచ్చుకల తోరణం!

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యుత్ తీగలపై ఊరపిచ్చుకలు వందలాదిగా వాలుతున్నాయి. దీంతో కరెంట్ తీగలు పిచ్చుకల తోరణాలను తలపిస్తున్నాయి. షాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ వైర్లపై ఊరపిచ్చుకలు నిత్యం ఇలా వాలుతున్న దృశ్యాలు స్థానికులను ఆహ్లాదపరుస్తున్నాయి.

– షాబాద్(చేవెళ్ల):

శంషాబాద్ విమానాశ్రయంలో ఓజోన్ రక్షిత ఎయిర్ కండిషన్ ఏర్పాట్లు

- సంప్రదాయ ఏసీ యూనిట్ల మార్పిడి 80 శాతం పూర్తి
- ఇన్వర్టర్ ఆధారిత ఏసీల ఏర్పాటు

శంషాబాద్: కర్బన తటస్థ విమానాశ్రయంగా ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్న శంషాబాద్ విమానాశ్రయంలో పర్యావరణ హితంగా మరో అడుగు ముందుకు వేసింది. సంప్రదాయా ఎయిర్ కండిషనర్‌ల స్థానంలో ఇన్వెస్టర్ ఆధారిత ఎయిర్ కండిషనర్‌లను ఏర్పాటు చేస్తోంది. విమానాశ్రయంలో టెర్మినల్, ఇతర భవనాల్లో ఉన్న మొత్తం 300 ఏసీ యూనిట్లను యుద్ధప్రాతిపదికన మార్చివేస్తున్నట్లు జీఎంఆర్ విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే సాంప్రదాయ బల్బుల స్థానంలో ఇటీవలే పూర్థి స్థాయిలో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసిన జీఎంఆర్ సంస్థ ఎయిర్ కండిషనర్‌ల మార్పిడిలో కూడా అదే విధంగా చర్యలు తీసుకుంటోంది. ఈ ఇన్వర్టర్ ఆధారిత ఏసీల ద్వారా గ్రీన్ హౌస్ వాయువులు(ghgs) గణనీయంగా తగ్గించనున్నాయి. ఓజోన్ పొరకు హాని కలిగించే వాయువులు కూడా దీనిని ద్వారా గణనీయంగా తగ్గుముఖం పట్టనున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు విమానాశ్రయంలో సాంప్రదాయ ఎయిర్ కండిషనర్‌లు వినియోగించే విద్యుత్ వినియోగం మొత్తంలో కూడా ఇది 31 శాతం వరకు తగ్గించనుంది.

4 లక్షల మందికి బతుకమ్మ చీరలు

జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్


సాక్షి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి: దసరా కానుకగా జిల్లాలో నాలుగు లక్షల మంది మహిళలకు 'బతుకమ్మ' చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ తెలిపారు. తెల్లరేషన్‌కార్డులు కలిగియుండి.. 18 ఏళ్ల పైబడిన స్త్రీలందరికీ చీరలను అందజేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ బతుకమ్మ చీరల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో 4 లక్షల మంది అర్హులున్నట్లు గుర్తించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. సెప్టెంబర్ 20వ తేదీలోగా చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ భవానీశంకర్, డీఎస్ఓ గౌరీశంకర్, డీఆర్‌డీఓ ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

షాద్‌నగర్‌క్రైం: అతివేగంగా వచ్చిన బస్సు ఓ బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడిన ఘటన శనివారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కాలేద్, ఇమ్రాన్‌లు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ సమీపంలోని దారుల్‌ఉలుమ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం పాఠశాలకు వెళ్లి ద్విచక్ర వాహనంపై షాద్‌నగర్ పట్టణానికి వస్తున్నారు. లింగారెడ్డిగూడ బ్రిడ్జి వద్ద అతివేగంతో ఎదురుగా వచ్చిన నాట్కోర్ పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న విద్యార్థులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



గువ్వ గూడు.. ఎంత బాగుందో చూడు

గువ్వ గూడు ఎంతో బాగుందో చూడు.. అన్నట్టుగా పక్షులు పదిలంగా అల్లుకున్న పిట్ట గూళ్లు ఆకట్టుకుంటున్నాయి. పక్షులు ఎంతో అందంగా గూళ్లను కట్టుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. మండలంలోని ఎన్కేపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న బావిలో ఉన్న పక్షులు అల్లుకున్న గూళ్లు వాహనదారులను, బాటసారులను ఎంతగానో సంబురపరుసున్నాయి.

– మొయినాబాద్ రూరల్(చేవెళ్ల):

నగరంలో చోరీలు.. ముంబైలో జల్సాలు

- రెండుసార్లు జైలుకెళ్లొచ్చినా బుద్ధి మారలేదు
- తాళం వేసిన ఇళ్లే టార్గెట్
- ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రూ.4 లక్షల విలువైన బంగారం, ఇతర వస్తువుల స్వాధీనం
- నిందితుడితో పాటు సహాయకుడికీ కటకటాలు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ గంగారెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ గంగారెడ్డి

అత్తాపూర్: రెండుసార్లు జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మార్చుకోని ఓ నిందితుడిని, అతడి సహాయకుడిని రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. రూ. 4లక్షలకుపైగా విలువ చేసే బంగారం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఏసీపీ గంగారెడ్డి విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చింతల్‌మెట్ ప్రాంతానికి చెందిన మహ్మద్ గౌస్ పాషా (22) చిన్నతనం నుంచి దొంగతనాలు చేస్తూ బతుకుతున్నాడు. 2011లో నగరంలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి జువైనల్ హోంకు వెళ్లి వచ్చాడు. అనంతనం 2013లో మరో రెండు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లాడు. దీంతో కులపెద్దలంతా కలిసి తల్లితండ్రులను ఒప్పించి అతనిలో మార్పు తెచ్చేందుకు ముంబైలోని జమాత్‌కి పంపారు. అక్కడికి వెళ్లిన పాషా చెడు అలవాట్లకు బానిసగా మారాడు. తిరిగి దొంగతనాలు ప్రారంభించాడు. చోరీ డబ్బుతో 15రోజుల పాటు ముంబైలో జల్సా చేసేవాడు. 15 రోజుల అనంతరం నగరానికి తిరిగి దొంగతనం చేయడం వెళ్లడమే పనిగా పెట్టుకున్నాడు. తాళాలు వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేసి బంగారం, డబ్బును మాత్రమే దొంగతనం చేసేవాడు. ఇదే క్రమంలో పాషా రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 10 దొంగతనాలు, లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్‌లో ఒక దొంగతనం చేశాడు. వరుస దొంగతనాలపై నిఘాపెట్టిన రాజేంద్రనగర్ పోలీసులు శుక్రవారం ఉదయం పాషాతో పాటు అతడి సహాయకుడు కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల కృష్ణతో కలిసి పాషా ఓ బైక్‌ను దొంగిలించాడు. పాషా దగ్గర నుంచి 5 తులాల బంగారు ఆభరణాలు, 40 తులాల వెండి, 3 టీవీలు, రెండు బైక్‌లు, ఒక ల్యాండ్‌కు సంబంధించిన పేపర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు పాషాపై పీడి యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. వీరితొ పాటు ఉండే మరో దొంగ పరారీలో ఉన్నాడని, అతడిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కొద్ది రోజుల క్రితం ఓ కార్పొరేటర్‌కు సంబంధించిన కారు కాలిపోవడానికి కారణం కూడా పాషా అని పోలీసులు నిర్ధారించారు. విలేకరుల సమావేశంలో డీఐ నాగయ్య, ఎస్సై శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి



సుగుణమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ జైపాల్ నాయక్

మాడ్గుల: మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన తోలు సుగుణమ్మ (30) అనే మహిళ పాముకాటుకు గురై శనివారం తెల్లవారు జామున మృతిచెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు.. సుగుణమ్మ, భర్త బిక్కయ్య, ముగ్గురు కుమారులతో కలిసి శుక్రవారం రాత్రి తమ ఇంట్లో నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో సుగుణమ్మ పాముకాటుతో అస్వస్థతకు గురి కావడంతో చికిత్స నిమిత్తం న ల్గొండ జిల్లా దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది.

మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం

పాముకాటుతో మృతిచెందిన సుగుణమ్మ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎంపీపీ జైపాల్‌నాయక్ హామీ ఇచ్చారు. ఆర్కపల్లిలో మృతురాలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

మట్టి పెళ్లలు మీదపడి కూలీ మృతి

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ కార్మిక సంఘాల డిమాండ్



వెంకటేష్ మృతదేహం

అత్తాపూర్: ప్రహరీ కూలడంతో మట్టిపెళ్లలు మీదపడి కూలీ మృతిచెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా లింగనపల్లికి చెందిన వెంకటేష్ (34) మూడేళ్ల క్రితం ఉప్పర్‌పల్లికి వచ్చి కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 245 వద్ద వెంకటేష్ కూలిపనులకు వెళ్లాడు. కాంట్రాక్టర్ సిద్ధిఖ్ కాంపౌడ్ వద్ద పనులు చేయాలని ఆదేశించాడు. దీంతో అక్కడే పనులు చేస్తున్న వెంకటేష్‌పై ఒక్కసారిగా కాంపౌండ్ కూలి మట్టి పెళ్ళలు మీదపడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘటన స్థలానికి చేరుకొని బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



మమత (ఫైల్)

మొయినాబాద్(చేవెళ్ల): వ్యవసాయ పొలం వద్ద ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని ఎత్‌బార్‌పల్లిలో శనివారం జరిగింది. సీఐ సునీత తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఎత్‌బార్ పల్లికి చెందిన ఒగ్గు మమత (23)కు, నగరంలోని ఉప్పుగూడకు చెందిన శ్రీనివాస్‌తో ఏడాదిన్నర క్రితం వివాహమైంది. ఈ నెల 21న మమత తల్లిగారింటికి ఎత్‌బార్‌పల్లికి వచ్చింది. శనివారం ఉదయం ఇంట్లోవాళ్లంతా వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. ఇంటి వద్దే ఉన్న మమత మధ్యాహ్నం 1 గంటల సమయంలో భర్త శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడుకుంటూ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లింది. పొలం వద్ద ఉన్నవాళ్లకు దూరంగా వెళ్లి ఓ చెట్టుకు తాడుతో ఉరివేసుకుంది. చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మమత ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి

షాద్‌నగర్‌క్రైం: వృద్ధుడు శవమై కనిపించిన ఘటన శనివారం ఫరూఖ్‌నగర్ మండలంలో చోటుచేసుకుంది. విఠ్యాల గ్రామానికి చెందిన కావలి జంగయ్య (70) నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని తెట్టెరాళ్ల గుట్టపై గొర్రెల కాపరులకు జంగయ్య శవం కనిపించింది. వెంటనే విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

పెద్దఎల్కిచర్ల ఘటనలో ఐదుగురి అరెస్టు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల ఘటనలో వీరన్నపేట గ్రామానికి చెందిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై లింగం తెలిపారు. వీరన్నపేటకు చెందిన పట్గరి నర్సింహులు, తుప్పగూడ శ్రీశైలం, గిరిమోని శ్రీరామ్, యాదయ్య, కావలి నరేష్ అను ఐదుగురు యువకులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

BIRTHDAY GREETINGS





■ **We purchase car car cars** any model any condition any state spot setelment & cash. Ph: 8074580477/9703703632 [H-691506]

VEHICLE FOR SALE

■ **Mahindra 25 seater Good** Running School Bus for sale 2005 Model at Kukatpally. KPHB. cont:- 9848127888. [H-616922]

■ **DUSTER RXL 110, Doctor** Driven Impeccable Diesel/Red, 2012 make 50000Km, Rs. 7 Lakhs. Contact Between 9-11A.M only. No Brokers. Ph: 9849039870 [H-618649]



■ స్టూడెంట్స్ వీసా ప్రాసెస్ యూరప్‌లో డిప్లొమా మేనేజ్‌మెంట్, BBA, MBA చదవాలనుకునే వారు సంప్రదించండి. స్టూడెంట్ లోన్ & సర్టిఫికెట్ అటెస్టేషన్ చేయ॥ 9985010900 [H-693487]

■ **2016 - 17 TTC, (D.Ed), HPT / TPT మేనేజ్‌మెంట్ సీట్లు** కలవు. TTC కి అర్హత: ఇంటర్‌లో SC, ST 45%, BC, OC 50%. TPT కి అర్హత BA, స్పెషల్ తెలుగు, M.A (Telugu) HPT కి అర్హత: మధ్యమ, విశారద పాస్, ప్రిన్సిపల్, కర్నూలు. 93912 34134. [L-598802]

■ **Medical courses for SSC or INTER** Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

■ **SSC/Inter Pass/Fail Join Degree,** BA, B.Com, B.Sc, PG (All) Open 10th/Inter one sitting PRR College, Koti. 9246162339 DSNR 9848389369. [H-785088]

■ **Direct SSC, Inter, Degree, PG(all)** M.Phil, Ph.D, B.Ed, D.Ed, ITI, LLB, B.Sc-Agri, M.Sc-Agri B-Pharm, D-Pharm all Courses. Cont: 9160081597, 7093266087. [HA-16387]

COACHING CENTER

■ **స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ @ శ్రీ సాయి** డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్, హైదరాబాద్, Ex: ఆర్మీవారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్ టైమ్) Ph: 9704878897, 9704883837. [H-618643]

■ **Shakuntala IIT - NEET Academy, Best** Coaching for VIII - X, Inter, EMCET, Mains, Advance & NEET Long Term Opp: AXIS Bank Kukatpally. 9949962923, 8309355837. [H-693775]

DISTANCE EDUCATION

■ **Open Degree, Open Inter,** Open 10th, One Sitting Degree, PPTTC. Pass guarantee, geeni since. 20 yrs. 9346964789 [H-693879]

■ **Inter/Degree One Sitting Direct** 10th, B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA. Contact:9121496078 [H-693839]

SPOKEN ENGLISH

■ **Spoken English & IELTS by prof. Rami** Reddy;, for students, Employees, House wives at American English Centre; kukatpally ph: 9440381676. [H-616923]

TUITIONS

■ **Maths 99 Academy Home** Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]

■ **Sai Ram Home Tuitions Offer Exp,** I-XII SSC, CBSC, ICSC, Inter, Eamcet, AIEE, IIT, B.Tech, Deg Welcome M/F. Ph: 8328099273, 9247315777 [H-004]

■ **Rupa Home: Tuition for 1-12 (SSC,** CBSC, ICSC) Inter, Degree, B.Tech, PG, CA, IIT, JEE, Welcome Tutors M/F. Ph: 7013855152, 9849460305. [H-693616]

■ **Learning Solutions Experienced** Lecturers for I-XII (IB/IGCSE/ICSE/ CBSE/ISC/SSC) Inter, Eamcet, NEET, IIT, GRE. 8019004455, 7013376117. [H-691153]

■ **Synapse home tutions provides** Exp. Faculty for B.Tech/ BE/ ECE/ CSE/ IT/ EEE/ MECH/ CIVIL & AERO/ X/ INTER/ AIEEE/ IIT. 9959821128 [HA-48510]

■ **Home Tutor Avlble D.D.Colony &** Baghamberpet 22yrs Exp. especially in corporate Schools & Colleges Besides CBSE Who can pay Handsome FEE. 9581403384, 7997422644. [H-691154]



PACKERS & MOVERS

■ **S.S.S.ప్యాకర్స్&మూవర్స్ లోకల్,ఆల్ ఇండియా** D2D. DSNR, Uppal, V.Puram 90320 28929, Sec, ECIL:9394428929, KP, M.P.: 9391072529, VJA, GNT, VIZ,CHE,BNG. [H-693953]

■ **Sri Siri Packers & Movers pioneer** in packing & moving. B.O.: HYD. 96664 81748, 70329 25888. RJY: 94901 31251. H.O.: Vizag: 98662 78567 [V-1156]



■ మేడిపల్లి, పర్వతాపురం, నారపల్లి, చెంగిచర్ల, కొర్రెంల, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్, పరిసర ప్రాంతాలలో ప్లాట్స్, ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లు అమ్మబడును, కొనబడును. 9000206043 [H-607871]

■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

■ **Required Plots & Lands at Kukatpally , KPHB,** Miyapur, Kondapur, B.Hills, J.Hills, Gachibowli Area 200 yds to 5000 yds 1 acre to 100 Acre Development sites also required. 9849001795. [H-693341]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

COMMERCIAL

■ **2000 Sft. New Commercial Ground Floor** @ LB Nagar, Opp. Kamineni Hospitals. Contact: 7036441111. Suitable for MNC's & Banks. [H-691026]

■ **Independent New Building** Facing Malakpet to Dilsukhnagar Main Road Beside SBI Having Cellar Plus, 1st, 2nd, 3rd & 4th, Four Floors Measuring About 4000 (Sft) Each Floor Available for Rent in Part or Full Highly Suitable for Showrooms, Offices, Polyclinic, Diagnostic Centre Etc. Ph: 9849025127, 9949797466 [H-618644]

FARM HOUSE FOR SALE

■ **Unique Concept 1/2 Acre Farm House.** 1000 Sft. Villa. 50 Farms on 32 Acre Club House Swimpool. 15000 Trees Planted 30 Mints from APPA Junction. Ph:9866669768. [H-693495]

FLAT FOR SALE

■ **SFT 2,800/లకే ఇంటర్నేషనల్** Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ తుర్కయాంజాల్ సాగర్‌రింగ్ రోడ్‌కు అతి దగ్గరలో కరుణశ్రీ రెసిడెన్సి 2 BHK ఫ్లాట్స్ అమ్మబడును. లిఫ్ట్, కార్ పార్కింగ్ కలదు, రెడీ టూ ఆక్యుపై. Ph: 9666669809, 9000009642. [H-618628]

■ **SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు** దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

■ జీడిమెట్ల S R నాయక్‌నగర్, మోడి గార్డినియా అపార్ట్‌మెంట్స్, 2 BHK, 645 Sft, 2nd Floor, Price 12 Lakhs. Ph: 9491887247 [H-691501]

■ **Sainikpuri 5th** ఎవెన్యూ బేకరి దగ్గరా E/F 3BHK 1425Sft వుడ్ వర్క్ కార్ పార్క్, ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 7350015060, 9100539199. [H-693687]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు భూమి పూజ ఆఫర్ క్రింద కేవలం రూ.14,00,000/- మాత్రమే. Cell : 81010 10168, 81010 10169 [G-48]

■ **"Smart city" ready to occupy** Opp: open house, chintalkunta, L.B.Nagar, 2&3 BHK DLX Flats for sale available "C" Block 503 5th floor 1330 sft, W/F, "D" Block 401, 4th floor 1600 sft, W/F, "D" Block 306, 3rd floor 1905 sft, E/F with all amenities. contact: 9912313030, 9100062766 [HA-5834]

■ **Prashantinagar, uppal ring road,** Opp: survey of india lane 2 B/R Flat, 1040 sft, Fully furnished, Rs. 37 Lakhs. Direct sale. Ph: 9052962498 [H-691033]

■ **KPHB Gopalnagar 3 BHK** Deluxe Flat 1600Sft W/F as per G.O.86 with Power Back UP Car Parking. Ph: 9885900058. [H-691155]

■ **Beeramguda Vandanapuri Colony** New Flats 2200/- Sft., 24 Hrs. Water, Indp. Houses & Duplexes, 100% Vasthu 35 Lakhs - 65 Lakhs Avl. Ph: 9502746943. [H-693821]

■ **G.K's Pride Near Sainikpuri 1053 to** 2768 (Sft) 2,3 & 4 BHK Super Luxury Flats. Gated Community, world Class Amenities. Ph:9000009122/ 21. [HA-9430]

■ **Hitech City No GST khajaguda** Near DPS 2/3 BHK 1235 & 1485 Sft., Good Ground Water. Ready to Occupy @ 4000/- Sft. Ph: 8886666664, 8886666661. [H-693566]

■ **A.S.Rao Nagar Saket Road 1½ KM** from Radhika Behind G.R.Reddy Nagar 2 BHK Deluxe Flats 1100 to 1200 Sft Ready to occupy Aditi Builders. Ph: 9948295182. [H-693426]

■ **Gachibowli Near GHMC Approved** 3 BHK 1530 Sft, E & W/F Flats for Sale. Good Residential Area Near IT. @ 4000/ Sft. Ph: 8886666664, 8886666661. [H-693567]

■ **Masabtank Humayun Nagar 3** BHK Deluxe Flats 1640 Sft & 1750 Sft Best Location with All Amenities. Ph: 9246377701. [H-618648]

■ **Flat For Sale DB 730Sft 302 SB** 560Sft 301, at Prajaya Avenue Phase II Main Road Amberpet, Hyderabad Opp: Sai Maruthi Service Station Price Negotiable. Contact: 9490612319. [H-618642]

■ **Prasadampadu 2BHK Deluxe Flats at** Ballem Vari Veedhi and 3 BHK Deluxe Flats N Pent House at Ser Centre. Ready for Occupation. Ph: 8121195005, 9848051466. [HA-22]

■ **Chinna Cherlapally, Nr.Mint Compound,** Silver Oaks Apts 215, 1 BHK Flat 500 Sft in 2nd Floor with Lift, 24hrs Water, Generator. Ph: 9347168163/ 7386574440 [H-693434]

■ **3BHK 2000 Sft ground Flr N/F Flat** (25 Yrs old) @ Banjara Hills, Rd No-10, Hotel Taj Krishna backside road, Naveen Nagar for sale ✆ 98851 80930 [V - 5613]

■ **Somajiguda, Kapdia Lane,** 3BHK, 1750 sft, E/F. Contact: 9346647722 [H-693570]

■ **Erragadda 2BHK 800 sft flat** ground floor be side bata lane 24 hours water bike parking Ph: 9866093047/ 9849271177 [H-693571]

■ **Pragathi Nagar & Nizampet** new deluxe flats 2 BHK, 3 BHK Flats for sale ready to occupy Ph: 8074752327/8008792855 [H-691508]

■ **Sri nagar colony 1212** SFT East facing 3rd Floor, resale near ratnadeep super market @ Ph: 9985800001 [H-691507]

HOUSE FOR SALE

■ **Indp. Duplex హౌస్ HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ నార్త్ ఈస్ట్ ఫేస్ ఇల్లులు & ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్ ఉప్పల్ బస్టాప్ దగ్గరలో అమ్మబడును మరియు ఘట్‌కేసర్, యాదగిరిగుట్ట యందు ఈస్ట్‌ఫేస్ ఓపెన్ ప్లాట్లు కలవు. సం॥ 8179011437, 8008927698. [H-693780]

■ దమ్మాయిగూడ సైలెంట్ ఎన్‌క్లేవ్ ఇండిపెండెంట్ హౌస్ 130 Sq.Yd's మరియు G+1 170 Sq.Yds. అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలదు. సంప్ర: 7675911758. [H-693423]

■ హైదరాబాద్‌లో 12 లక్షలకే డూప్లెక్స్ ఇల్లు. సకల సౌకర్యాలు గల హౌసింగ్ సొసైటీలో ఇండ్లు, ప్లాట్లు కలవు. & 100% Govt. రోడ్డుకు కమర్షియల్ ప్లాట్లు కలవు. ప్లాట్లపై 50 వేలు డిస్కౌంట్ కొద్ది రో॥ మా॥. 8247779826. [H-693979]

■ దమ్మాయిగూడ, మాడల్ ఇల్లు 650 **Sq.Ft.** 200 గజాలు, రేకులతో కప్పబడిన కంపౌండు వాలు, వాటర్ టాంక్ 6000 లీ॥ 100% వాస్తు అర్జెంటుగా అమ్మబడును. ఫోన్: 8639663702, 7702527246. [H-691031]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

■ **Nadargul Beside MVSR Enginee ring** College Gated Community 2 BHK DLX Indp. Houses @ TCS Adibatla Call: 9346375131. [H-618637]

■ **Ameenpur, Nr. Chandanagar Lux-Dup.** Villa's @ 68 (L), HMDA Appr., G. Comm., 24 hrs Water, Ready to Occupy. Durga Homes. Ph: 9849034695/ 7661085559 [HA-8294]

■ **Masab Tank M.G.Nagar, Near** Chacha Nehru park (G+1), 100 Sqyds, East facing, Cost: 70 lakhs Contact: 9348388880/ 8125305668. [H-693779]

■ **Nagole Hyderabad Indp. Duplex** & Triple Villas GHMC Approved Gated Community @ 4000/- per. Sft. Plots Sizes 200 to 400 Sq.Yds. 2400 to 3700 Sft. Available Contact: 9849997737, 9908005004. [HA-48175]

■ **Indp. House, 210 Sq.Yds,** 95lac, hasthinapuram, s-w cnr @7337058451 [HA-2872]

■ **Uppal HMDA Housing Projects** 20 Acres 231 Duplex and Independent Villas Near to Warangal Highway. 80% Bank Loan. Ph: 8143697697 [H-691060]

■ **House for Sale 150, 100, N/F,** Medipally Ready to Occupy 133, 166 W/F, Adarsha Nagar, Near Kalyanpuri, Booking Vasistha Group. Ph: 8466006633/ 9700066693 [H-691503]

■ **Prajay 2 BHK Indp House @ 22.54** Lakhs, Nr Shameerpet @ Genome Company, HMDA Approved, Avl Pmay benfits upto 2.67 Lakhs. Ph:7702213784 [H-693943]

■ **Duplex villas @ uppal peerzadi guda** gated community HMDA approved, price starts from.49.5L, 80% bank loans Ph:9515160080 [H-693350]

■ **ECIL, Nagaram, 127 Sq.Yds, 1100** Sft 2BHK, South Facing East Face + Car park Independent House for sale. 100% Vaastu. Bank Loan Avail. Ph: 9346480840 [H-693778]

■ **Nacharam Yerrakunta Indp Houses** Asbestos Rooping, Renovated-(40 S.Yds 7,50,000/-), (90 S.Yards 16 Lakhs), 130 S.Yds 20 Lakhs). Ph: 9676834541/ 9963518027 [H-693793]

■ **New Indp. Houses for Sale at Uppal** Depot, Bajaj Electronics Beside 150, 135, 125, 198 Yds Rs. 40L-58 Lakhs, Loan Available. Ph:9640138219/9246577319 [H-693939]

■ **Villa for sale (Semi completed)** G+2 Floors (Each Floor 2,500 SFT) at kismatpur rajendra nagar Contact: 9440284777 [H-691505]

INDUSTRIALSHED

■ కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాకు ఆనుకొని 25 HP కరెంట్‌తో 230 చ.గజముల ఇండస్ట్రియల్ RCC బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 9391019406 [H-691319]

■ **Required Industrial Plot/Shed** on Rent Qutright Purchase of about 500-1000 Sq.Yards Near City. Ph: 9967462198, Rahul, Email: rgp1234@gmail.com [H-618641]

■ **50 MW/PA solar panels MFG** Facility with all amenities production ready condition with 35000 sft buildings for sale in hyderabad. Contact: 9966030317/9966030372 [HA-48490]

LAND FOR SALE

■ ఇబ్రహింపట్నం, కొంగర కళహన్, తుర్క గూడ, కప్పాడు పరిసర ప్రాంతాలలో భూములు అమ్మబడును. కొనబడును. సంప్రదించండి. 9866526888 [H-693767]

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్(నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 1 ఎకర 10 లక్షలు ఫిక్స్‌డ్. 7799170419. [L-598116]

■ **Karimnagar Highway Facing Malbar & Mango** Garden 5 Acrs & Shamirpet (Mdl) 3 Acrs Mango Garden & Guest House & L.B.Ngr, Navodaya Cly 480 (Yds). Ph: 9505899055, 9948360053. [HA-9216]

■ **5Acres Land for sale @Chevella,** Nyalata Village, 16 Lakhs per acre, 45km from Hyderabad, B.T.Road, North East facing, well developed area, clear title with legal opinion. Black Soil &Fencing. Ph: 9248328999, 9908189999. [HA-14095]

■ **ONGOLE Near Ammanabrolu station** sea side 50acres land suitable for resorts / paper/ pharma/ engineering Industries, Residential Colleges. Ph: 9849965630 [H-693781]

LEASE / RENT

■ **Industrial Godowns in 45000 Sft., 2000** Sft. Guest House, Power, Water, Solar Fencing Compound wall in 5 Acres Land @ WGL H/W Narapally. 9000739666. [HA-16004]

LEASE / RENT

■ **S.R.Nagar Main Road Commercial** Space for Rent/ Lease 2 Floors Each Flr. 2000 Sft. only for Banks/ Showrooms. Ph: 9849882711, 8142424201. [H-693829]

PLOT FOR SALE

■ **మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023** Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ **99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం** శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ **యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP** అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ **రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి** జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ **Adibatla HMDA అప్రూవ్డ్ All** డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ **ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95** వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ **150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత** 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ **షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న** రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ **ECIL, నాగారంలో 368 Sq.Yds N/F ప్లాటు** కలదు. మరియు యాదాద్రి, సురేంద్రపురి మెయిన్ రోడ్‌కి 500 మీ॥ దూరంలో 5999/- Per Sq.yd ప్లాట్లు కలవు. ఫోన్: 7207272888, 9182261844 [H-693431]

■ **యాదాద్రిలో YTDA అప్రూవ్డ్ లే-అవుట్** యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానము నుండి కేవలం 2 ని॥ల ప్రయాణ దూరంలో సకల సౌకర్యాలతో అందిస్తున్న 30 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో బంగారం లాంటి ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఆకర్షణీయమైన ధరలో అందుబాటులో కలవు. ప్రతి నిత్యం స్వామి దర్శనం అంతులేని సౌభాగ్యం. ఫ్రీ సైట్ విజిట్ & ప్లాట్ బుకింగ్ కొరకు సంప్రదించండి: Meenesh, ఫోన్: 8328149117, 9010708466. [HA-5823]

■ **గచ్చిబౌలికి 15 KM, ORR కి 1 KM, Near by** పటాన్‌చెరువు, HMDA Layout, per S.Yard 8000/- to 11,000/- ఓపెన్ ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ Avail. ఫోన్: 9959862819. [H-693752]

■ **యదాద్రి యాదగిరిగుట్ట దేవస్థానానికి** చేరువలో YTDA అప్రూవ్డ్ వెంచర్‌లో అన్ని Devp తో ఓపెన్ ప్లాట్లు కలవు. సైట్ విజిట్ కొరకు సంప్రదించండి. 9346866666 [HA-5824]

■ **అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న** యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ **అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500** గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ **సిద్ధిపేట్ జిల్లా పరిధిలో కోమరవెళ్ళి 1st కమాన్** హైవే నుండి దేవస్థానం వెళ్ళే రోడ్‌లో ప్లాటింగ్ చేసిన స్థలం సౌత్/ ఈస్ట్ ఫేస్ 2 రోడ్స్‌లో 2250 గ॥ మొత్తం అమ్మబడును. ఫోన్: 9908315760, 7702510312. [H-693934]

■ **రామోజీ ఫిల్మ్‌సిటీ, Om City 108** దేవాలయాలకు దగ్గరలో శ్రీగంధం మొక్కలతో 150, 200 గజాల ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. ఫోన్: 9700363377. [H-693927]

■ **బీబీనగర్ నిమ్స్, ఎయిమ్స్ ప్రక్కన** అన్ని డెవలప్‌మెంట్స్‌తో తక్కువ ధరకు 150-1000 గ॥ల ప్లాట్లు కలవు. మంచి ఇన్వెస్ట్‌మెంట్ కలదు. 9703968111 [H-691202]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96031 45395 [B-421]

■ **బెంగుళూరు హైవే J.P దర్గ దగ్గరలో** అభివృద్ధి చేస్తున్న లే అవుట్ కేవలం చ॥గ॥ 799/- కంపెనీ డైరెక్ట్ ఆఫర్. ఫ్రీ సైట్ విజిట్. సంప్ర॥ 99891 82399 [G-55]

■ **హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం** 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

■ **బెంగుళూరు హైవే J.P దర్గ దగ్గరలో** అభివృద్ధి చేస్తున్న లే అవుట్ కేవలం చ॥గ॥ 799/- కంపెనీ డైరెక్ట్ ఆఫర్. ఫ్రీ సైట్ విజిట్. సంప్ర॥ 99891 82399 [G-55]

■ **ఫార్మాసిటీ ముచ్చర్ల శ్రీశైలం హైవేకి** 1KMలో 100 Acers గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్స్, అవుట్‌రేట్ మరియు 40 నెలల వాయిదాలలో తక్కువ పెట్టుబడి. ఒకేసారి ఎక్కువ రాబడి గల ప్లాట్స్ కొరకు Ph: 8008325552, 8885577055. [HA-1803]

■ **నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్** హాస్పిటల్ రిస్సార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడిగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600 మా॥. 9121793882/ 9951397563 [H-693982]

■ **నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు** నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. LP No. 09/GNT/2016. ఫోన్: 9652525050 [H-693841]

■ **ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49** వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ **Old safilguda (MKG) N/F 160 Sqyd** @ Sqyd Rs/- 17,500 Near Bus Stop clear title, Loan available Ph: 8019774871,9959993401 [H-618938]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

■ **Company Direct HMDA Plots @ BB** Nagar. Inside RRR, MMTS, NIMS, AIIMS & 100' Bus Rd. Face. Buy 200 Sq.Y. & Get 20 G. Gold Coin. Limited Offer. Ph:9949912266 [H-693971]

■ **Commercial Plot-DTCP Final Approved** 734 Sq.Yds. (50'x 132') Facing N-50Ft/ S-33Ft. Roads @ Rs. 3400 Sq.Yd. at Kadthal Nr. Pharma City Spot Regd. 9700668034/ 74. [HA-1513]

■ **Adhibatla, Tukkuguda, Pharma city** HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans. Ph:8801279050. [H-693189]

■ **ORR Facing Developed Open** Plots, Flats in Gated Community Ideal for Villas, Apartments Construction 267, 311 sq.yds @ 7200/- Club house S.pool etc. Call: 7981083826; 9246505643 [HA-14293]

■ **Plot for Sale 300 Sq.Yd with** Compound Wall at Neredmet, Kakatiya Nagar Colony, St.No. 5 West Facing. Ph: 9848024786. [H-618647]

■ **Appajunction Opposite to** Police Academy Residential Plots 1200 Syds for Sale, North Facing. Ph: 8309602233 [H-693823]

■ **Farm Plots Nr. Patancheru within** HMDA Limits 250 Acres Gated Community Venture with Malbar Plantation Maintenance Free @ 999/- only. Ph: 9642224789. [H-693833]

■ **Rs. 120000/- per 100 Sq.Yds just** 12Km & Rs 7000/- per Sqyds Commercial Plot 4 Km from Shamshabad. Clear Title & Spot Registration. Cont: 9177288300. [H-691606]

■ **Adibatla, HMDA Approved Layout** L.P.No.60/2016, Nr. TCS, Cognizant, ORR & MNC Projects & Shad Nagar, DTCP Approved Layout. Ph: 9603459477. [H-693834]

■ **Medchal HMDA Prime Villa Plots NH-44** Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

TO-LET

■ **Tarnaka Street No:2, Vijaya** Residency 2nd Floor, 3 BHK Flat No: 202, 24 hrs. Water, Lift, Car Parking 100% Vastu. Contact: 9490134478. [H-693440]

■ **For Infosys/ Genpact Employees** at Pocharam 3 BHK Villas in 6 Acre Gated Community with Club House, Swimpool Generator Backup Must See. 9701087656. [H-693496]

■ **3 BHK, Flat No-3B, Srinidhi** Apartments, Road No.2, Street No.6, West Maredpally, Secunderabad-26, Cont: 9440334415. for Rent. [H-691414]

■ **Tolet for small families 2BHK, 2nd** floor Gokul Ravi Apartments, moosaram bagh Near Andal Nilayam 24 hrs water+Car park, No lift con 9849086752/27560227 [H-693769]

■ **3000 Sft 4BHK Flat with semi** Furnished with good interiors For Rent in Rd.No 10 banjarahills "2" Car parking + servant Quarter. ph: 09663242888/ 9700148000 [H-693770]

■ **3 BHK with All facilities** Koyamanoor Besides Narayanamma High School Near Amba Theater, Mehdipatnam. Ph: 9290764528. [H-693557]

■ **2 BHK, E/F, 970 Sft, Meerpet,** vinayaka colony bore+tap,24 Hrs water, marble floring, wood work completed: 9502238918 [H-691408]

■ **Required 10,000Sqft to 12,000 Sqft** Constructed Building in and around Madhapur, Kondapur, Gachibowli, Miyapur, Chandanagar, S.R.Nagar, Yousufguda, Balkampet, Mothinagar, Bachupally, Gajularamaram for a reputed IAS Academy (Hostel) Interested Parties can Contact: 9494274208, 9885554208. [HA-1020]

WATER PROOFING

■ **Yona Water Proofing Solution's for** Bath Rooms, Walls, Floors, Water Tanks, Sumps & Grouting 100% Garent. Call Joushua. 9505752971, 8897602102. [H-691451]

■ **Sri Ganesh Water Proofing.** Bathrooms, Water Tanks, Sump, Side Walls, Crack Filling, Preasure Grouting 10 yrs Grty. Ph:7732080127 [H-691151]



■ **Festival season offer: Advertise** your product/ service On 32sft digital screen 900 times P.M .Pay 1 month &we will give you another month free For direct customers only (t& c apply).ph : 040-27120669/ 40124813. [H-693678]

COMPUTERS



HOSTELS

■ **SVB హాస్టల్స్ & రియల్ ఎస్టేట్స్** హాస్టల్స్, టిఫిన్ సెంటర్లు & ఇండ్లు, ప్లాట్స్ కొనదలచిన, అమ్మదలచిన. 9948754599/9491216699 [HA-842]

FOR SALE

■ **మయూర్ ఎలక్ట్రానిక్స్. LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

■ **శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ LED T.V లు** మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

■ **మంచి రన్నింగ్‌లో ఉన్న ఫుడ్‌కోర్టు ఇంకా** సరికొత్త రెస్టారెంట్ & లాడ్జి అతిసుందరమైన హయత్ నగర్ ORR జంక్షన్ హైవే బిల్డింగ్‌లో అమ్మకం. ఫోన్: 7842894515/9916222702 [H-693977]

■ **దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్‌లో మంచి రన్నింగ్‌లో** ఉన్న బార్ & రెస్టారెంట్ A/C, నాన్ A/C లాడ్జి విత్ బ్యాన్‌క్వేట్ హాల్స్ సెంట్రల్ A/C లీజ్డ్ బిల్డింగ్ శివాని కాంప్లెక్స్. 9390032555, 9949922259. [HA-1927]

■ **బొడుప్పల్, హనుమాన్ నగర్, సన్నీ** బేకర్స్ వెనుక మంచి రన్నింగ్‌లో ఉన్న ఫ్యాన్సీ మరియు శారీస్ స్టోర్ అమ్మకమునకు కలదు. 8074724719/ 9849296734 [H-693782]

■ **LED TV, Cameras, Computer for Rent** Mobile, Furniture, Wanted Receptionist, Telecaller, Computor Operator, Marketing B/G, Sales Executive, Driver. Ph: 24049999, 9963873279. [H-618592]

■ **Good Running Internet Center** For sale @ main road balkampet - 8801083869; Beauty parlour @ Amerpet for sale - 9030136806. [H-693771]

KITCHEN

■ **Commercial kitchen equipments** for sale at lakdikapool beside maruti gardens contact: 8886191688/9866939037 [H-691504]

SAREES & DRESSES

■ Req. Teachers for I - V Cls for Maths Subject Trained or Graduates, Attractive Sal., Immediate Appointment. Cont: @ St.Nizamis High School, Rd No.10, Opp. Lane to in come Tax Colony, Banjarahills. 9866991337 [H-693196]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ప్రకృతికాంత సిగలో పచ్చగన్నేరు పూలు

షాబాద్ మండలం ఆస్పల్లిగూడ ఎగ్‌వే కంపెనీ ఆవరణలో పచ్చగన్నేరు పూలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. చెట్ల నిండా పసుపుపచ్చ వర్ణంలో ప్రకృతిసిద్ధంగా విరగబూసిన పూలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. కొమ్మ కొమ్మకూ పదుల సంఖ్యలో ఉన్న వీటిని తనివితీరా చూసి పులకిస్తున్నారు ఇటు వైపు వచ్చేవారు.

– షాబాద్(చేవెళ్ల):

అటవీ శాఖ అధికారులకు

నెమలి అప్పగింత

కొందుర్గు:

మండలంలోని చిన్నఎల్కిచర్ల గ్రామానికి చెందిన నవీన్, సందీప్ అనే యువకులకు శనివారం జాతీయ పక్షి దొరికింది. దీంతో వారు నెమలిని వెంటనే కొందుర్గు పశువైద్య సిబ్బందికి అప్పగించారు. జాతీయ పక్షికి శస్త్ర చికిత్సలు అందించి అటవీశాఖ అధికారులకు అప్పగించినట్లు డాక్టర్ విష్ణువర్ధన్‌గౌడ్ తెలిపారు.



గ్రామస్తులకు లభించిన నెమలి

నక్కర్తమేడిపల్లిలో ఫార్మా సందడి



నక్కర్తమేడిపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట పట్టా రైతుల సందడి



అధికారులకు అంగీకార పత్రాలు అందజేస్తున్న రైతులు

- పట్టా భూములు ఇచ్చేందుకు ఆసక్తి
- అంగీకార పత్రాలిచ్చిన పలువురు రైతులు

యాచారం: మండలంలోని నక్కర్తమేడిపల్లిలో ఫార్మా సందడి నెలకొంది. పట్టా భూములు ఇవ్వడానికి రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. గ్రామంలోని పట్టా భూముల సేకరణకు రైతుల ఇంటింటికి తిరగాలని అధికారులు నిర్ణయించినప్పటికీ.. ఆ శ్రమ లేకుండానే భూములు ఇచ్చేలా రైతులు ముందుకు వస్తున్నారు. మంగళవారం నుంచి గ్రామంలో ఆయా మండలాల తహసీల్దార్ల ప్రత్యేక బృందం పట్టా భూముల సేకరణకు పర్యటించనుంది. నాలుగు రోజుల్లోనే 200 మందికి పైగా పట్టా రైతులు 500 ఎకరాలకు పైగా భూమి ఇస్తామని స్వయంగా అధికారుల వద్దకు వచ్చి అంగీకార పత్రాలు ఇచ్చారు. శనివారం నక్కర్తమేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట రైతుల సందడి నెలకొంది. పలు సర్వే నంబర్లల్లో పట్టా భూములున్నా రైతులు తమ పట్టాదారు, పాసు పుస్తకాలను తీసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చారు. తమ పట్టాదారు, పాసుపుస్తకాల్లో ఉన్న భూముల ఎకరాల వివరాలు తెలుసుకుని భూములు ఇచ్చే విధంగా అధికారులు అంగీకార పత్రాలు అందజేశారు. రైతులు కూడా ఉమ్మడిగా వచ్చి భూములు ఇవ్వడానికి అంగీకార పత్రాలు రాసి ఇచ్చారు. వచ్చే నెల గ్రామం ఫార్మాపై కాలుష్య నియంత్రణ బోర్డు ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్న నేపథ్యంలో ఆలోపే సేకరించాల్సిన 2,225 ఎకరాల పట్టా భూమిని సేకరించడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.

100 మంది చొప్పున ఆర్డర్

నక్కర్తమేడిపల్లి గ్రామ పట్టా రైతులకు పరిహార చెక్కులు ఇవ్వడానికి ఇబ్రహీంపట్నం ఆర్డీఓ మధుకర్ రెడ్డి ఆర్డర్ జారీ చేయడానికి రెడీ అవుతున్నారు.

ప్రభుత్వం పట్టా రైతులకు పరిహారం చెక్కుల జారీ పవర్ ఆర్డీఓకే అప్పగించిన దృష్ట్యా అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులపై ఆర్డర్ జారీ చేయడానికి చకచకా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామంలో సేకరించాలిన 2,200 ఎకరాలకుపైగా ఉన్న పట్టా భూమికి 100 మంది రైతుల చొప్పున ఆర్డర్ పాస్ చేసి పరిహారం చెక్కులు అందజేసేలా చూస్తున్నారు. ఇన్నాళ్లూ టీఎస్ ఐఐసీ– జాయింట్ కలెక్టర్ ఉమ్మడి సంతకాలతో ఫార్మా భూ బాధితులకు పరిహారం చెక్కులు అందజేసేవారు. భూములు రిజిస్ట్రేషన్లు చేసినా పరిహారం చెక్కులు త్వరలో వచ్చేవి కావు. దీంతో భూములు ఇచ్చే ఆసక్తి ఉన్నప్పటికి చెక్కుల జాప్యంతో రైతులు పెద్దగా ఆసక్తి చూపే వారు కాదు. కానీ ప్రస్తుతం ఆర్డర్ పాస్ చేసి పట్టా రైతులకు పరిహారం చెక్కులు ఇచ్చే పవర్ ఆర్డీఓకే ఉండటంతో రైతులు తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రామంలోని పట్టా భూములు ఫార్మాకు కచ్చితంగా పోతాయని పసిగట్టిన రైతులు ఈ భూములను అమ్మితే వచ్చే డబ్బులతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తక్కువ ధరలకు భూముల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.

దళితులపై దాడులు దారుణం

- నిందితులను వెంటనే అరెస్టు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్



దళితులతో మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

కొందుర్గు: పెద్దఎల్కిచర్లలో దళితులపై దాడులకు పాల్పడటం దారుణమని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. ఇటీవల పెద్దఎల్కిచర్ల, వీరన్నపేట గ్రామస్తుల మధ్య జరిగిన గొడవను పురస్కరించుకొని శనివారం కేవీపీఎస్ జిల్లా బృందం పెద్దఎల్కిచర్ల గ్రామాన్ని సందర్శించింది. గాయపడిన దళిత యువకులను పరామర్శించారు. వీరన్నపేట గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు దళితుడైన భూమగళ్ల దీపక్‌ను అడ్డగించి దాడి చేయడం దారుణమన్నారు. అడ్డు వచ్చిన మరికొందరు యువకుల తలలు పగులగొట్టడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. దాడికి పాల్పడిన వారిని ఇప్పటివరకూ అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసులు ఇప్పటికైనా స్పందించి వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సామేల్, నాయకులు నర్సింహ, చెన్నయ్య, ప్రశాంత్, ఈశ్వర్, గౌస్, జంగయ్య, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎలికచర్ల దళితులపై దాడిచేసిన అగ్రకులాల వారిని వెంటనే అరెస్టు చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అంజనేయులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



మాట్లాడుతున్న చొక్కంపేట ఆంజనేయులు

షాబాద్(చేవెళ్ల): దళితులపై దాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం ఆయన షాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని రాళ్లు, గొడ్డళ్లతో దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దఎల్కిచర్ల గ్రామంలో దళితులపై దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. సమావేశంలో మాల సంక్షేమ సంఘం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి రాజు, కేవీపీఎస్ డివిజన్ నాయకుడ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను జిల్లాలోనే ఏర్పాటు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నర్సింగ్‌రావు

చేవెళ్ల: ప్రజల సౌకర్యార్థం జిల్లాల పునర్విభజన చేశామని చెబుతున్న సీఎం కేసీఆర్.. రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం హైదరాబాద్‌లోనే ఉంచటం ఏమిటని సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు ప్రశ్నించారు. చేవెళ్లలో సీపీఐ నాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయం వెంటనే జిల్లాకు రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, దళితులకు, గిరిజనులకు 3 ఎకరాల భూమి, నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు.. ఇలా అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు.

ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో మళ్లించటం జిల్లా ప్రజలకు తీరని అన్యాయమన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను పేదలకు పంచుతామన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో రావి నారాయణరెడ్డి భవన్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య, బీకేఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ అఫ్సర్, సీపీఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఎం.ప్రభులింగం, కె.రామస్వామి, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, నాయకులు సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, అంజయ్య, ఎం. బాలయ్య, సత్తిరెడ్డి, మంజుల, లక్ష్మి, బ్రహ్మాచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంగలి బాలయ్య, ఉపాధ్యక్షులుగా సుధాకర్ గౌడ్, మల్లేశ్, లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మాచారి, సహాయ కార్యదర్శులుగా లత, రాంరెడ్డి, కోశాధికారిగా ప్రతాప్‌రెడ్డి, సభ్యులుగా శ్రీనివాస్, సాయిలమ్మ, అనంతయ్య, కృష్ణారెడ్డి, శ్రీహరి ఎన్నికయ్యారు.

మట్టి వినాయకుడికి.. జై

వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. వివిధ ఆకారాలు.. ఆకృతులలలో ఏకదంతుడికి ఆకర్షణీయమైన పందిళ్లు వేశారు. ఉండ్రాళ్లస్వామికి భక్తి ప్రపత్తులతో ఓ బొజ్జ గణపయ్య.. మీ బంటు మేమయ్య అంటూ పాటలు పాడుతూ పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్లను చేసి ఫలహారాలు సమర్పించారు. ఈ సారి భక్తులు పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో చాలామంది మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆ విగ్రహాల వద్ద సెల్ఫీలు దిగారు.


డి. దశరథ, హౌసింగ్ బోర్డు కాలనీ, చేవెళ్ల


పి. సదానంద్ ఫ్యామిలీ, నర్కొండ, శంషాబాద్ మండలం


డి. మమత, షాద్‌నగర్


ఎం. నేహా, షాద్‌నగర్


వినాయకుడికి పూజలు చేస్తున్న అజీజ్‌నగర్ సర్పంచ్ మంగ


నాగరాజు యాదవ్, రావులపల్లి కలాన్, శంకర్‌పల్లి మండలం


ఎం. శరత్ కృష్ణ, షాద్‌నగర్


పి. హరిచందన, తుక్కుగూడ, మహేశ్వరం మండలం


యాచారం మండలం నజ్దిక్ సింగారంలోని బి.శ్రీనివాస్ ఇంట్లో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం


సీహెచ్. బాలకృష్ణ, మల్కీజ్‌గూడ


జి. లోకేశ్‌రెడ్డి, ఎంపీ. పటేల్‌గూడ, ఇబ్రహీంపట్నం మండలం


పురుషోత్తం, పెద్ద అంబర్‌పేట, హయత్‌నగర్


ఎస్. ప్రవీణ్, నాగన్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలం


డి. శ్రీశైలం, పెండ్యాల, మహేశ్వరం మండలం


వెంకట్‌జాదవ్, శంకరపల్లి


జె. రమేష్, పటేల్ పిల్లోనిగూడ, శంషాబాద్


శ్రీరామ యూత్, షాద్‌నగర్


శరత్‌చంద్ర, భాస్కర్ రెడ్డి, ఇప్పలపల్లి, కల్వకుర్తి


వివేకా యూత్, కాకునూర్, కేశంపేట మండలం



ఎంపీపీఎస్ ఎల్కగూడ విద్యార్థులు, మొయినాబాద్ మండలం



రఘునాథరెడ్డి, శంకర్‌పల్లి


అజయ్ చారి, వెల్జాల, తలకొండపల్లి మండలం

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





భలే ఐడియా..

మొక్కజొన్న పంటను అడవి పందుల నుంచి కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. షాబాద్ మండలంలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో రైతులు మొక్కజొన్న చేనుచుట్టూ పాతచీరలను కట్టి అడవిపందుల నుంచి పంటలను కాపాడుకునేందుకు బెదురు పెడుతున్నారు. చీరలు రంగులమయంగా ఉండడంతో వాటిని చూసి అడవిపందులు భయపడి పారిపోతున్నాయి. దీంతో రైతులు ఊపిరి పీల్చుకుంటుంటే.. దానిని చూసిన వారు ఔరా.. ఆ రైతుల భలే ఐడియా వేశాడే అంటూ ఆశ్చర్య పోతున్నారు.

– షాబాద్(చేవెళ్ల):

రాజేశ్వర్‌కు మదర్ థెరిస్సా పురస్కారం

రాజేంద్రనగర్:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.రాజేశ్వర్ నాయక్‌కు మదర్ థెరిస్సా పురస్కారం లభించింది. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సామాజిక సేవ సంస్థ 2017సంవత్సరానికి మదర్‌థెరిస్సా మెమోరియల్ అవార్డును ఆయన ప్రదానం చేశారు.



రాజేశ్వర్ నాయక్‌కు అవార్డు అందజేసి సన్మానిస్తున్న దృశ్యం



పంచవటి కాలనీ శివారులో ఇళ్ల చుట్టూ వరద నీరు



పందెన్‌వాగు కాల్వ ఇరుగ్గా ఉండటంతో పక్కనుంచి వెళుతున్న నీరు

ముంచెత్తిన వాన

- నీట మునిగిన పంచవటి కాలనీ లోతట్టు ప్రాంతాలు
- ఇళ్లనుంచి బయటకు వచ్చేందుకు ప్రజల ఇబ్బందులు
- సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మణికొండ:

భారీ వర్షం ముంచెత్తడంతో పందెన్‌వాగు పొంగి ప్రవహించింది. మణికొండ గ్రామపంచాయతీ, జీహెచ్‌ఎంసీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పంచవటికాలనీ, శివారులోని రాయదుర్గం రోడ్లు జలమయమయ్యాయి. పందెన్‌వాగును నిబంధనలకు విరుద్ధంగా కుదించటంతో వరద నీరు వెనక్కి తన్ని రోడ్లపై ప్రవహించింది. దీంతో ఉదయం గృహాలనుంచి బయటకు వచ్చేందుకే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న మణికొండ సర్పంచ్ కె.నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎం.రాఘవరెడ్డి, గచ్చిబౌలి కార్పోరేటర్ సాయిబాబలు సందర్శించి అధికారులకు సమాచారం చేరవేశారు. శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ మమత అక్కడకు చేరుకుని జేసీబీలతో వరద కాల్వలో అడ్డుగా ఉన్న వాటిని తొలగింపచేశారు. రెండు గంటల అనంతరం నీరు రోడ్లపైనుంచి కాల్వలోకి వెవెళ్లింది. పక్కనే ఉన్న చిత్రపురి కాలనీలో భవన నిర్మాణ కార్మికుల గుడిసెలు పూర్తిగా నీటిలో మునగటంతో వారంతా భవనాల్లోకి తరలివెళ్లారు. పందెన్ వాగును ఇరిగేషన్ శాఖ మ్యాపుల్లో ఉన్న విధంగా అభివృద్ధి చేస్తే ఎలాంటి అడ్డంకులు లేకుండా వరద నీరు వెళ్లి ముంపు బాధలు తప్పుతాయని స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చారు.



నీటమునిగిన చిత్రపురికాలనీ నిర్మాణ కార్మికుల గుడిసెలు



వరద ఉద్ధృతిని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మొక్కలు నాటిన ఎంపీ కవిత



మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపీ కవిత

మొయినాబాద్(చేవెళ్ల): నిజామాబాద్ ఎంపీ కవిత మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఎంపీ కవిత మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి 'జై తెలంగాణ' అని నినాదాలు చేశారు. నాటిన మొక్కలను సంరక్షించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్, సీఐ సునీత, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విరివిగా ఎరువుల కొనుగోలు



ఎరువుల కోసం వచ్చిన రైతులు

కందుకూరు: మండల పరిధిలో శుక్రవారం రాత్రి 16.8 మి.మీ వర్షపాతం నమోదైయింది. దీంతో రైతులు పంటలకు ఎరువులు వేసుకోవడానికి ఫర్టిలైజర్ దుకాణాలకు శనివారం ఉదయం నుంచే తరలివచ్చారు. ఎరువులు ఉన్న దుకాణాలు, సొసైటీ వద్ద రైతులతో సందడిగా మారింది. కాగా ఎరువులు కొనుగోలు చేయడానికి ఉదయం ఒకేసారి రైతులు రావడంతో కొద్దిసేపు ఇబ్బందులు ఎదురైనా, ఆ తర్వాత లారీల్లో మరికొంత స్టాక్ రావడంతో దుకాణాదారులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం మండలంలో యూరియా 54 టన్నులు, డీఏపీ 45 టన్నులు, పొటాష్ 29 టన్నులు, కాంప్లెక్స్ 10 టన్నులు, సూపర్ 3 టన్నులు ఉదయం అందుబాటులో ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. యూరియా కొరత ఏర్పడకుండా ఆదివారం వరకు ఫర్టిలైజర్ షాపులకు 80 టన్నులు, సొసైటీకి మరో 60 టన్నులు తెప్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామన్నారు.

వినాయక పూజల్లో స్వామిగౌడ్



నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వామిగౌడ్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

– రాజేంద్రనగర్:

వర్షానికి కూలిన పీర్ల మజీద్

మొయినాబాద్(చేవెళ్ల):

రెండు రోజులుగా కురిసిన ముసురు వర్షానికి మొయినాబాద్ మండల కేంద్రంలో పీర్ల మజీద్(ఖషీర్‌ఖానా) కూలిపోయింది. మొయినాబాద్ మండల కేంద్రంలో మొహర్రం సందర్భంగా పీర్లు పెట్టడానికి మజీద్ నిర్మించారు. చాలా రోజుల క్రితం నిర్మించింది కావడంతో ముసురు వర్షాలకు గోడలు తడిసి కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.



ముస్లిం కమిటీల ఎన్నిక

చేవెళ్ల: చేవెళ్లలోని జామా మసీదులో శుక్రవారం మండల ముస్లిం మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, చిల్లా మౌలాలి కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షఫియోద్దీన్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో చేవెళ్ల గ్రామ ముస్లిం యూత్ అసోసియేషన్, ఈద్గా, శ్మశాన వాటిక కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల గ్రామ యూత్ అధ్యక్షుడిగా మహ్మద్ హామెద్ షరీఫ్, ఉపాధ్యక్షుడిగా అన్వర్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అయూబ్, సయుక్త కార్యదర్శిగా మహ్మద్ లియాఖత్, కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఈద్గా, శ్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ బాసిత్, ఉపాధ్యక్షుడిగా యూసుఫ్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్, సంయుక్త కార్యదర్శులుగా షరీఫ్, హనీఫ్, కోశాధికారులుగా మహమ్మద్ షఫీ, మహమ్మద్ గౌస్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో ముస్లిం లీగ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ చాంద్‌పాష, మసీద్ కమిటీ సభ్యులు రాజ్‌మహమ్మద్, జహాంగీర్, నసీరుద్దీన్, షరీఫ్, ఖాజాపాష, అక్బర్, జహాంగీర్, నసీర్, సర్దార్, ఇబ్రహీం పాల్గొన్నారు.

పెయింటింగ్ ఆర్టిస్టులు సంఘటితమవ్వాలి



చేవెళ్లలో సమావేశమైన పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు

చేవెళ్ల: సమస్యల పరిష్కారానికి పెయింటింగ్ ఆర్టిస్టలంత సంఘటితంగా ఉండాలని రాష్ట్ర పెయింటింగ్ ఆర్టిస్టు అసోసియేషన్(పీఏఏ) అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి కె. మల్లేశ్‌లు అన్నారు. చేవెళ్లలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెయింటింగ్ ఆరిట్స్టలతో సమావేశాలు నిర్వహించి ఆయా డివిజన్‌ల వారిగా కమిటీలు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్లలోని పెయింటింగ్ ఆర్టిస్టలు కె. యాదయ్య(దుర్గ ఆర్ట్స్), శ్రీనివాస్ (శ్రీను ఆర్ట్స్) పవన్ ఆర్ట్స్ పవన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి

షాబాద్: తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని బోడంపహాడ్ సర్పంచ్ కోరే అరుణచిన్నయ్య, టీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ ఇనాయత్ చెప్పారు. శనివారం మండలంలోని బోడంపహాడ్‌లో మిషన్ భగీరథ పథకం కింద వాటర్‌ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా వాటర్‌ట్యాంకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంచంద్రయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జైజై గణేశా

- మొదలైన నవరాత్రి ఉత్సవాలు
- మండపాలలో కొలువుదీరిన వినాయకులు



చేవెళ్ల: శ్రీచైతన్య కళాశాలలో పూజల్లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు



చేవెళ్లలో..



చేవెళ్ల: రజకనగర్‌లో నెమలిపై కూర్చున్న వినాయకుడు




మొయినాబాద్: అంగడీ బజార్‌లో వినాయకుడి వద్ద సీఐ సునీతను సన్మానం చేస్తున్న మోహన్‌గౌడ్



మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న సర్పంచుల సంఘం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్



షాబాద్: పోలీస్‌స్టేషన్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎస్ఐ రవికుమార్ దంపతులు



మొయినాబాద్ : పెద్దమంగళారంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

చేవెళ్ల: వినాయక చవితి పండుగను శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పలు కాలనీలతో పాటు గ్రామాల్లో కూడా ఏకదంతుని ప్రతిమలను ప్రతిష్టించారు. వినాయక ప్రతిమల వద్ద భారీ సెట్టింగులతో మండపాలను అందంగా తయారు చేసి ప్రతిమలను ఏర్పాటు చేశారు.

షాబాద్: మండల పరిధిలోని గ్రామాలలో గణపయ్యాలను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మండలంలోని షాబాద్ పోలీస్‌స్టేషన్, కుమ్మరిగూడ, తాళ్లపల్లి, షాబాద్, గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

సీఐకి సన్మానం

మొయినాబాద్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మిగణపతి నగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగడి బజార్‌లో ప్రతిష్టించిన వినాయకుడికి సీఐ సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు సీఐని సన్మానించారు. కార్యక్రమంలో మోహన్‌గౌడ్, ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్ పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: మండల పరిధిలో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

మొయినాబాద్ రూరల్: మండలంలోని హిమాయతన్‌గర్‌లో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి వినాయకుడికి పూజలు నిర్వహించారు. అజీజ్‌నగర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి సర్పంచ్ మంగళి మంగరాములు, వార్డు సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం

శంకర్‌పల్లి: ఇంటర్ దశ చాలా కీలకమైందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శంకర్‌పల్లి సర్పంచ్ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని బీవీఆర్ ఫంక్షన్‌హాలులో శనివారం శ్రీవివేకనంద జూనియర్ కళశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుపండితుడు రాఘవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

Zone Guide

నేడు హైదరాబాద్‌లో రైతు సదస్సు

షాబాద్: హైదరాబాద్‌లో నేడు (27న)నిర్వహించే రైతు దినోత్సవ సదస్సుకు రైతులందరూ హాజరుకావాలని షాబాద్ మండల కిసాన్ రైతు సంఘం అధ్యక్షుడు గడిగే గజేందర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని నారాయణగూడ కేశవ మెమోరియల్ కళాశాలలో ఉదయం 11 గంటలకు భారత్ కిసాన్‌సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, రాము, జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి హాజరవుతరన్నారు.

28న రైతు దినోత్సవం

మొయినాబాద్: భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 28న రైతు దినోత్సవం నిర్వహించనున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ మాధవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్‌లో సోమవారం ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రాంభమవుతుందన్నారు. దేశవాలి ఆవులను పోషించే రైతు దంపతులకు సన్మానం నిర్వహిస్తామన్నారు.

వ్యవసాయ రంగంలో యువతను ప్రోత్సహించాలని కేంద్రమంత్రికి వినతి

మొయినాబాద్: వ్యవసాయ రంగంలో రాణిస్తున్న యువతను ప్రోత్సహిస్తూ పురస్కారాలు అందించాలని యువజన సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గని వెంకటేశ్‌గౌడ్ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌కు విన్నవించారు. మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. అధిక దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్న యువతకు పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తే మంచిదన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని వెంకటేశ్‌గౌడ్ తెలిపారు.

ఇంటర్వ్యూ



జయశంకర్
అంశం: వ్యవసాయం
మండల వ్యవసాయ అధికారి, శంకర్‌పల్లి

ప్రశ్న: సేంద్రియ వ్యవసాయాన్ని ఏ రకంగా ప్రోత్సహిస్తున్నారు?

జవాబు: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు 75శాతం సబ్సిడీపై వానపాముల ఎరువుల తయారీకి షెడ్డుతో పాటు ఎరలు (వానపాములు) సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

ప్రశ్న: మండల స్థాయిలో భూసార పరీక్షా కేంద్రాల ఏర్పాటు ఎంత వరకు వచ్చింది?

జవాబు: శంకర్‌పల్లి మండలానికి 3 మినీ భూసార పరీక్షా కేంద్రాలు ఖరారు అయ్యాయి. అయితే రెండు వ్యవసాయ విస్తరణ అధికారుల క్లస్టర్లు కాలిగా ఉండటం చేత ఒక మినీ భూసార పరీక్షా కేంద్రానికి కిట్ వచ్చింది. త్వరలోనే ఇన్‌స్టాల్ చేయడం జరుగుతోంది.

ప్రశ్న: రైతులకు ఇచ్చే సూచనలు ఏమైనా ఉన్నాయా?

జవాబు: రైతులు విత్తనాల, ఎరువుల, పురుగుల మందుల బిల్లులను పంట పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా పెట్టుకోవాలి. అనుమానం ఉంటే మండల వ్యవసాయాధికారిని లేదా 7288894657 నంబర్‌ను సంప్రదించాలి.

ప్రశ్న: డీబీటీ పథకం అమలు అవుతుందా?

జవాబు: శంకర్‌పల్లి మండలంలో పీఓఎస్ మెషిన్ ద్వారా రైతు వేలిముద్రతో ఆధార్‌కు అనుసంధానించి ప్రత్యక్ష లబ్ధిబదిలీ అమలు అవుతోంది.

–శంకర్‌పల్లి :

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.





మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవతి
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామికీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
1) "Sorry" by Justin Bieber
2) "Gangnam Style" by Psy
3) "See You Again" by Wiz Khalifa
4) "Blank Space" by Taylor Swift
5) "Despacito" by Luis Fonsi

2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
1) D. Subbarao
2) Dr. Y.V. Reddy
3) C. Rangarajan
4) Raghuram Rajan
5) Bimal Jalan

3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
1) Punjab 2) Haryana
3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh

4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
1) Justice Manmohan Singh
2) Justice V.K. Shali
3) Justice Suresh Kait
4) Justice Mukul Mudgal
5) Justice G.P. Mittal

5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
1) Syed Ghayorul Hasan Rizvi
2) George Kurian
3) Sunil Singhi
4) Vada Dasturji Khurshed
5) None of these

6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
1) Shah Rukh Khan
2) Salman Khan
3) Aamir Khan
4) Akshay Kumar
5) Anupam Kher

7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
1) C.E. Morgan
2) Colson Whitehead
3) Adam Haslett 4) Kelly Link
5) Margaret Verble



BANK POs, Clerks & Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
1) USA 2) China 3) Japan
4) Germany 5) U.K.

9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
1) Turkey 2) Yemen
3) Syria 4) Greece
5) Lebanon

10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
1) World Tuberculosis Day
2) World Rabies Day
3) World Heart Day
4) World Kidney Day
5) World Health Day

11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
1) Paris 2) Vienna 3) Rome
4) Venice 5) The Hague

12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
1) Christiana Figueres
2) Patricia Espinosa
3) Federica Mogherini
4) Sylvie Goulard
5) Annick Girardin

13. Pudong International Airport is located in which of the following cities?
1) Seoul 2) Beijing
3) Shanghai 4) Hongkong
5) Tokyo

14. Who is the author of the book "On Balance: An Autobiography"?
1) Justice Anna Chandy
2) Justice Leila Seth
3) Justice Fathima Beevi
4) Justice Sujata Manohar
5) None of these

15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
1) Hong Kong
2) Switzerland 3) Singapore
4) USA 5) Netherlands

16. Where are the headquarters of the World Water Council?
1) Zurich, Switzerland
2) Frankfurt, Germany
3) Marseille, France
4) Nairobi, Kenya
5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు- ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షలో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి
ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (సినిమా)
10.00 సైమా కర్టెయిన్ రైజర్
11.00 నువ్వొస్తానంటే నేనొద్దంటానా (సినిమా)
14.25 శ్రీరస్తు శుభమస్తు (సినిమా)
17.35 గోవిందుడు అందరివాడేలే (సినిమా)
20.30 నం.1 యారీ విత్ రానా
22.30 రెబల్ (సినిమా)

maa

07.30 ఫన్ టైమ్
08.00 రాశిఫలాలు
09.00 అదుర్స్ (సినిమా)
12.00 సన్నాఫ్ సత్యమూర్తి (సినిమా)
15.00 సినిమా చూపిస్త మామా (సినిమా)
18.00 సింగం 3 (సినిమా)
21.00 బిగ్ బాస్

Z తెలుగు

07.30 శ్రీకరం శుభకరం
08.00 డా॥ సుభాష్ చంద్ర షో
09.00 అ... ఆ... (సినిమా)
12.00 అప్సర అవార్డ్స్ ఈవెంట్
15.00 శ్రీమంతుడు (సినిమా)
18.00 దోర (సినిమా)
21.00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (సీజన్ 3)
22.00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్నేషనల్ 2017
22.30 పోలీస్ డైరీ

భక్తి TV

06.00 శ్రీ గణేశ సహస్రం
06.30 శ్రీ లక్ష్మీ సహస్రం
07.00 అర్చన
07.30 మంత్రపుష్పం
08.00 గణపతి దర్శనం
08.30 వారఫలం
09.30 జై... జై... గణేశా లైవ్
11.00 ధర్మసందేహాలు
11.30 వేదం జీవననాదం
16.30 గణపతి దర్శనం
17.30 శ్రీ గణేశ సహస్రం
18.00 శ్రీ లక్ష్మీ సహస్రం
19.00 భక్తి విశేషాలు
19.30 జై... జై... గణేశా లైవ్
20.00 వారఫలం
